

ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 58 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు : 4 +https:www.prajarepublic.com + వెల - 1/-

బుధవారం 02 అక్టోబర్ 2024

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# చీపురుపట్టిన ప్రధాని.. పాఠశాల విద్యార్థులతో కలిసి మోదీ స్వచ్ఛభారత్

- గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



(రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్ లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగసామ్యులు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్ రెడ్డి, రాజిర్రింజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం.

# మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయం: సీఎం చంద్రబాబు

అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు.. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని చెప్పారు.

## లాల్ బహదూర్ శాస్త్రి నిజాయతీ, నిరాడంబరత అందరికీ స్ఫూర్తిదాయకం

'జై జవాన్, జై కిసాన్' పిలుపునిచ్చి దేశాన్ని ముందుకు నడిపించిన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని చంద్రబాబు తెలిపారు. ఆయన నిజాయతీ, నిరాడంబరత, వ్యక్తిత్వం, త్యాగశీలత అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని చెప్పారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశం గర్వించదగ్గ ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

- గాంధీ జయంతి సందర్భంగా జాతిపితకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీతో పాటు పలువురు నివాళులర్పించారు.



దిల్లీ, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం దిల్లీలోని గాంధీ స్మారకం రాజాఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. "సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజాఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్ఖడ్, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

# టేకాఫ్ అయిన క్షణాల్లో కూలిన హెలికాప్టర్.. ముగ్గురు మృతి

పుణెలో ఓ హెలికాప్టర్ కూలిపోయిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు.



పుణె, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: మహారాష్ట్రలోని పుణెలో ప్రమాదం చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన క్షణాల్లో ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఉదయం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్లో ఇద్దరు పైలెట్లు, ఓ ఇంజినీర్ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. దిల్లీ కేంద్రంగా నడిచే ఓ ప్రైవేట విమానయాన సంస్థకు చెందిన హెలికాప్టర్.. ఈ ఉదయం పుణెలోని ఆక్స్ఫర్డ్ గోల్ఫ్ క్లబ్ హెలిప్యాడ్ నుంచి ముంబయిలోని జుహు ప్రాంతానికి బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే అది బద్వాన్లోని కొండల ప్రాంతాల్లో కూలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. విపరీతమైన పొగ మంచు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంలో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్.. ప్రాయశ్చిత్త దీక్ష విరమణ



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

తిరుమల, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. గొల్ల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. తితిదే అధికారులు పవన్కు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆయన తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వెళ్లి పరిశీలించారు. తిరుమల లడ్డూ కల్తీ నేపథ్యంలో పవన్ ఇటీవల ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు దీన్ని కొనసాగించారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి మంగళవారం సాయంత్రం తిరుపతి చేరుకున్న ఆయన.. అలిపిరి మెట్లమార్గం నుంచి కాలినడకన తిరుమలకు వచ్చారు.



## వారాహి డిక్లరేషన్ బుక్‌తో పవన్

శ్రీవారి దర్శనానంతరం పవన్ కల్యాణ్ వారాహి డిక్లరేషన్ బుక్తో వెలుపలకు వచ్చారు. చేతిలో ఎర్ర పుస్తకం ఉండటంతో భక్తులు ఆసక్తిగా గమనించారు. కాలినడక సమయంలోనే ఆయన తన వెంట డిక్లరేషన్ పుస్తకం తీసుకువచ్చారు. దర్శనానికి వెళ్లిన సమయంలో వెంట తీసుకెళ్లారు.

# అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు: మంత్రి అనిత హెచ్చరిక

- వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్ గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.









GV MALL shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# నేటి నుంచి చెత్త పన్ను రద్దు: ఏపీ సీఎం చంద్రబాబు

● రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్ చెప్పారు. నేటి నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్ చెప్పారు. నేటి నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు. గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకెళ్లారు. బానిసత్వం వద్దు.. స్వాతంత్ర్యమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్‌కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛభారత్పై ఉపసంఘం ఏర్పాటు చేశారు. దీనికి నేను చైర్మన్ గా ఉన్నాను. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. 2లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చాం. రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరం లోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ముందుకెళ్లాలి. 2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదు. ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛ సేవకులే. కొందరు స్వార్థ పరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుంది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద వైద్య కళాశాల ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.

# తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చిన పవన్ కుమార్తె

● ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిన్న కుమార్తె పొలెనా అంజన తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు.



తిరుమల, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమార్తె పొలెనా అంజన తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. తితిదే ఉద్యోగులు తీసుకొచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. పొలెనా మైనర్ కావడంతో ఆమె తరపున తండ్రిగా పవన్ కూడా ఆయా పత్రాలపై సంతకాలు పెట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలను జనసేన పార్టీ ఎక్స్లో పోస్ట్ చేసింది.

# హైడ్రాను నడిపిస్తోంది రేవంత్ కాదు.. రాహుల్ గాంధీ: కేటీఆర్

డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది. సీఎం రేవంత్రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. "కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడున్నారు? ఈ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్కు ఇస్తారో త్వరలో బయటపెడతా. కాంగ్రెస్కు నోట్ల కట్టలు కావాలి కానీ.. బాధితుల కష్టాలు పట్టవా? ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్. దీనిపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదు. దీనికోసం డబ్బు ఎక్కడి నుంచి తెస్తారు? ఈ అంశంపై 2-3 రోజుల్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తా. సీఎం, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదు. ఈ సీఎం.. మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు"అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# 2025 డిసెంబరు నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు

డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.



మచిలీపట్నం, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పోర్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నంను విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పోర్టుకు అనుసంధానంగా వచ్చే పరిశ్రమలను ఆహ్వానిస్తామన్నారు. బందరు కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి తదితరులు సీఎం పర్యటనలో ఉన్నారు.

# కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు.



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన తీరుతో సినీ పరిశ్రమలో కొంతమంది ఇబ్బంది పడ్డారన్నారు. కొందరు హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకొంటే.. మరికొందరు త్వరగా పెళ్లి చేసుకున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్లో మీడియాతో ఆమె మాట్లాడారు. బీసీ మహిళనైన తనపై అసభ్యకర పోస్టులు పెట్టడం బాధాకరమని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా పోస్టులు పెట్టాలని కేటీఆరే ఆ పార్టీ కార్యకర్తలకు చెప్పినట్లు ఉందన్నారు. "మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు భారాసలో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు" అని సురేఖ హితవు పలికారు.

# కలుషిత నీరు తాగి 30 మందికి అస్వస్థత

వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులోని కన్నెలూరు, నేతాజీనగర్లో కలుషిత నీరు తాగి సుమారు 30 మంది అస్వస్థతకు గురయ్యారు.



కడప, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులోని కన్నెలూరు, నేతాజీనగర్ లో కలుషిత నీరు తాగి సుమారు 30 మంది అస్వస్థతకు గురయ్యారు. జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని కొన్ని వార్డులకు చెందిన ప్రజలు వాంతులు, విరేచనాలతో ఆసుపత్రిలో చేరారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో బాధితులు చికిత్స పొందుతున్నారు. గత కొన్ని రోజులుగా తాగునీరు మురికిగా, దుర్వాసనతో వస్తుందని నగర పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మద్యపానం చేసే వాళ్లకు స్థానిక సంస్థల్లో టికెట్లు ఇవ్వబోము: ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

గాంధీ జయంతి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్యపానం చేయమని ప్రతిజ్ఞ చేశారు.



మంచిర్యాల, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇకపై మద్యపానం చేయబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞను ఉల్లంఘించే వారికి స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. టికెట్లే కాదు.. ఏ పదవులూ ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఇక్కడి కాంగ్రెస్ నేతలు మద్యం సేవించమని, మాదకద్రవ్యాలు తీసుకోమని ప్రమాణం చేశారు. గాంధీజీ కన్న కలలు సాకారం చేయడానికి మద్యానికి దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నట్లు వారు చెప్పారు. కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా జీవనం సాగిసామన్నారు. వర్గ విభేదాలు, కులమత తేడాలు, కక్షలు, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిస్తామని నేతలు తెలిపారు.

# తెనాలిలో దారుణం.. గొంతు కోసి యువకుడి హత్య

■ తెనాలి శివారులో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన బుధవారం చోటుచేసుకొంది.

గుంటూరు, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: తెనాలి శివారులో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన బుధవారం చోటుచేసుకొంది. తెనాలి రూరల్ సీఐ బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. బుర్రిపాలెం రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తులు యువకుడి గొంతు కోసి హత్య చేశారు. ఉదయం యువకుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలికి చేరుకొన్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు బుర్రిపాలెం గ్రామానికి చెందిన పేరిశెట్టి కోటేశ్వరరావు(34)గా గుర్తించారు. మంగళవారం ఉదయం వ్యక్తిగత పనులమీద తెనాలికి వెళ్లిన కోటేశ్వరరావు.. తిరిగి ఇంటికి రాలేదని అతని కుటుంబసభ్యులు తెలిపారు. అయితే కోటేశ్వరరావు గతంలో పలువురి సెలబ్రిటీల వద్ద బౌన్సర్ గా పనిచేసినట్లు చెప్పారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సిఉంది.



# తిరుమల లడ్డూ వివాదం.. నిజాలు నిగ్గు తెల్చేందుకే సిట్ దర్యాప్తు :ఆనం

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించారనడానికి అనేక ఆధారాలు ఉన్నాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు.



నెల్లూరు, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించారనడానికి అనేక ఆధారాలు ఉన్నాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. నెల్లూరు తెదేపా జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి భక్తుడికి నిజం చెప్పాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుపై ఉందన్నారు. అందుకే పబ్లిక్ డొమైన్లో ప్రతి జీవో గురించి తెలుసుకునే అవకాశం చంద్రబాబు కల్పించారని, వైకాపా అధినేత జగన్ జీవోలను దాచిపెట్టే సంస్కృతి సీఎంకు లేదని చెప్పారు. తితిదే ఛైర్మన్లుగా భూమా కరుణాకర్రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి తప్పు చేశారో లేదో నిగ్గు తేల్చడానికే సీఎం చంద్రబాబు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేశారన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
నంద్యాల
బుధవారం 02 అక్టోబర్ 2024 | https:www.prajarepublic.com | 3

**పాణ్యం, (రిపబ్లిక్ న్యూస్), అక్టోబర్ 2:** భారతదేశానికి స్వాతంత్ర సంపాదన కోసం అహింస మార్గాన ఎన్నో ఆలోచనలతో ఉద్యమాలను చేసి స్వాతంత్రాన్ని సాధించిన గాంధీజీ జయంతి నాడు మాంసం ,మద్యం, వాడకుండా ఉండరాదని రాజ్యాంగబద్ధంగా ఈ దేశం శాసనం చేసింది.



# మాంసం ఓకే... మరి మద్యం మాటేంటి..

## గాంధీ జయంతి నాడు బహిరంగంగా మాంసం విక్రయాలు

- అమావాస్య పెద్దల దినాన మద్యం అమ్మకాలకు నిరాకరణ
- అహింస వాది జయంతి నాడు హింస కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న అధికారులు

అయితే నాటి గాంధీ జయంతి నాడు పరిస్థితులకు అనుగుణంగా అధికారులు కొన్ని అంశాలలో అనుమతులు ఇచ్చి మరి కొన్ని విషయాలలో అనుమతులు నిరాకరించడం ఎంతవరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగబద్ధంగా శాసనాలను, చట్టాలను, అమలు చేయాల్సిన అధికారులు కుడి కన్నుతో ఒక చూపు, ఎడమ కన్నుతో మరొక చూపు, చూడడం ఎంతవరకు సబబు. సంప్రదాయాలను గౌరవించడానికి ఒకపక్క మాత్రమే చేస్తే చాలదు, రెండో పక్క కూడా చేయాలంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బుధవారం గాంధీ జయంతి నాడు మధ్యాహ్నం ఆదివారం అమావాస్య పెద్దలకు సాంబ్రాణి వేయాల్సిన పరిస్థితి ఉండడంతో బహిరంగంగా మాంసం విక్రయాలు కొనసాగాయి. అయితే గత రాత్రి నుంచి మద్యం షాపులు మాత్రం మూసివేసి పెద్దలకు పెట్టాల్సిన మందు నైవేద్యంపై మన్ను చల్లారు. మాంసానికి అనుమతులు ఇచ్చినట్లే మద్యాన్ని కూడా అనుమతులు ఇచ్చి రాజ్యాంగాన్ని చట్టాలను సవరించాల్సిన అధికారులు ఏకపక్షపాతంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సబబు. దేశవ్యాప్తంగా గాంధీ జయంతి నాడు హింస కార్యక్రమాలు, మద్యం అమ్మకాలు నిషేధం, అన్న చట్టాన్ని దశాబ్దాల కాలంగా అమలు చేస్తున్న పండుగల సమయంలో మాత్రం ఒకవైపు మాత్రమే ఆంక్షలు విధించడం ఎంతవరకు అనుకూలమైన అంశాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మాంసానికి అనుమతులు ఇచ్చిన అధికారులు, మద్యం అమ్మకాలకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదు. మధ్యాహ్నం మందు బాటిల్ల కోసము 100 నుంచి 200 రూపాయల వరకు బ్లాక్ లో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇటు ప్రజలు, అటు మందుబాబులు, ప్రశ్నిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రముఖుల జయంతిని అధికారికంగా ప్రకటించిన శాసనసభ చట్టాలలో ఎటువంటి నిర్వహణ లోపం లేకుండా అధికారులు చర్య తీసుకోవాల్సి ఉండగా ఎందుకీ సీతకన్ను వ్యవహారాలు. ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి మహాత్ముల జయంతి లను, వర్ధంతిలను, ప్రభుత్వం నిర్దేశితంగా ప్రకటించి వాటిని అమలు పరచాల్సి ఉండగా ఈ విధంగా ఒకవైపు మాత్రమే ప్రజలను అదోవ పట్టించడం సమంజసం కాదని ప్రజలు వేడుకుంటున్నారు.



బహిరంగంగా గాంధీ జయంతి నాడు మాంసం విక్రయాలు

# ఫ్రీ గిఫ్ట్ అంటూ మోసం చేసే అవకాశం ఉంది

- ప్రజలు అప్రమత్తంగా ఉండండి
- సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దు
- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 2:** టెక్నాలజీ రంగములో ప్రస్తుతం ప్రపంచం దూసుకుపోతున్న సంధర్భంలో దీన్ని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కావున ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సరియైన అవగాహన కలిగి ఉండాలని బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చెయ్యాలి అనే ఉద్దేశంతో కొన్ని ప్రత్యేకమైన సందర్భాలను( దసరా, దీపావళి) పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మోసం చేసే అవకాశం ఉంది. కాబట్టి వాటికి ఆశపడి ఆకర్షితులైతే సైబర్ నేరగాళ్ల చేతిలో పడి నిలువుదోపిడికి గురయ్యే అవకాశం ఉందని, డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడాలని మరియు పాన్‌కార్డు నంబర్,ఆదార్ నంబర్ అప్‌డేట్ పేరిట చేసన్నమోసాల గురించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ తెలియని మొబైల్ నెంబర్స్ నుండి మీ బ్యాంకు అకౌంట్ లేదా యోనో అకౌంట్ బ్లాకైందని, మీ పాన్‌కార్డు నంబర్,ఆధార్ నెంబర్ అప్‌డేట్ చేసుకొనేందుకు ఈ లింక్ క్లిక్ చేయండి' అని సందేశాలు వచ్చినప్పుడు జాగ్రతగా ఉండండి. ప్రత్యేకమైన సందర్భాలను పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మెసేజ్ లు వచ్చినప్పుడు,మోసపూరిత లోన్ యాప్ ల గురించి,మోసపూరిత ఉద్యోగ ప్రకటనలు మొదలగు మెసేజ్ లో ఉన్న లింక్ ని క్లిక్ చేసి, మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా నంబర్లు, పాస్‌వార్డులు, ఇతర సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం ద్వారా సైబర్ నేరగాళ్లు వాటి సహాయంతో మీ బ్యాంకు ఖాతాలోని సొమ్మును మీకు తెలియకుండానే దొంగిలిస్తారన్నారు. తెలియని మొబైల్ నెంబర్ ల నుండి వచ్చే లింక్ లను ఎట్టిపరిస్థితులలో క్లిక్ చెయ్యవద్దన్నారు. ఎవరితోనూ మీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. అలాగే గూగుల్ నోటిఫికేషన్ ద్వారా వచ్చే క్యాష్ రివార్డులు, స్క్రాచ్ కార్డ్ లని నమ్మవద్దన్నారు. ఎవరైనా కాల్ చేసి మీకు లోన్ శాంక్షన్ అయింది లోన్ అమౌంట్ పొందాలి అంటే కొన్ని రకాల ఫీజు చెల్లించాలి అంటే వారు మిమ్మల్ని మోసం చేస్తున్నట్లు గ్రహించాలన్నారు. సైబర్ నేరానికి గురైన తరువాత భాదపడేకంటే, ముందు నుంచి ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తం ఉండాలనే ఉద్దేశంతో సైబర్ మోసాల గురించి హెచ్చరిస్తున్నామన్నారు. మీ వాట్స్ యాప్ లకు తెలియని నెంబర్ల ద్వారా కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లు వచ్చినపుడు అప్రమత్తతో వ్యవహరించండి. మిమ్మల్ని చిన్న వాట్స్ యాప్ మెసేజ్, కాల్స్ ద్వారా సంప్రదిస్తారు. పార్ట్‌టైం జాబ్ చేస్తారా? అని అడిగి వాళ్లు పంపిన లింక్‌లో అకౌంట్ క్రియేట్ చేయిస్తారు. రిజిస్ట్రేషన్ కోసం నామమాత్రపు ఛార్జీలు అడుగుతారు అనంతరం మీ వ్యక్తిగత సమాచారం వారివద్ద భద్రపరుచుకొని ఇతర నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ హెచ్చరించించారు.

# ఘనంగా 155వ గాంధీ జయంతి వేడుకలు

శాంతియుత సమాజ స్థాపనకు అహింసా మార్గమే అందరికీ ఆచరణీయం



**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 2:** పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అహింసా మార్గంలో సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన జాతిపిత మహాత్మా గాంధీ అని, గాంధీజీ మార్గం అన్ని తరాలకు ఆదర్శప్రాయం అని, సమాజంలో శాంతియుత స్థాపనకు మహాత్ముడు చూపిన అహింసా మార్గం, సెక్యులరిజం అన్నవి ప్రతీ ఒక్కరూ ఆచరించాల్సిన మార్గాలన్నారు. "సమాజంలో ఏ మార్పునైతే మనము కోరుకొంటున్నామో అటువంటి మార్పు ముందుగా మనతోనే ప్రారంభం కావాలని" మహాత్ముడి భోదనలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలన్నారు. సమాజంలో శాంతిని ఎల్లప్పుడూ కోరుకొనే పోలీసుశాఖ మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి మార్గంలోనే పయనించి, ప్రజల్లో మార్పును తీసుకొని రావాలన్నారు. సమాజంలో అందరిని మంచి పౌరులుగా మనము మార్చ లేకపోయినా, కొద్ది మందినైనా హింసా ప్రవృత్తి నుండి దూరం చేసి, వారిని అహింసా మార్గంలో పయనించే విధంగా పోలీసు ఉద్యోగులు తమవంతు కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడిచి, నిజాయితీతో, దేశం పట్ల గౌరవం, భక్తి కలిగి, శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చెయ్యాలన్నారు. అసాంఘిత కార్యకలాపాల వైపు యువత ఆకర్షితులైతే, వారికి కౌన్సిలింగు నిర్వహించి, వారిని సక్రమమైన మార్గంలో నడిచే విధంగా పెద్దలు మార్గ నిర్దేశం చేయాలన్నారు. హింసాత్మక సంఘటనలు నుండి యువత ప్రేరణ పొందవద్దని, ప్రతీ ఒక్కరూ గాంధీజీ చూపిన అహింసా మార్గంలో నడవాలని, పోలీసులకు సహకరించాలని యువతకు, ప్రజలకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు.



# విజయవాడ వరద బాధితులకు కొరకు ఎన్ఎండి ఫిరోజ్‌కి రూ.1,07000 చెక్కులను అందజేత



**నంద్యాల, (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ వికాస్ వలి, ఇషాక్ వలి , ఉత్తేజ్, నవభారత్ మోయిన్,ఖాజా హుస్సేన్, హుస్సేన్ వలి ఇర్ఫాన్, మరియు టీచర్స్ , విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో బుధవారం 107000 రూపాయల చెక్కులను విజయవాడ వరద బాధితులకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 107,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్‌కి అందజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది, నంద్యాల ప్రవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి , వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ శాంతినికేతన్ సుధాకర్, వాసవి దస్తగిరి, డాక్టరు యాకుబ్, రఘు, నెరవాటి రోహిత్, రాజేష్, దశరథరామిరెడ్డి , ప్రతాప్ రెడ్డి , ఫ్రాన్సిస్, అభ్యుదయ వలి, రవి, రోహిత్, శేక్ష, రాజేష్, సురేష్, కిరణ్ ఇర్ఫాన్,ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాలు గెలవాలంటే యుద్ధాలే చేయక్కర్లేదు

- అహింసతో కూడా గెలవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ:ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 2:** రాజ్యాలు గెలవాలంటే యుద్ధాలే చేయక్కర్లేదు.. అహింసతో కూడా పోరాడి గెలవచ్చని నిరూపించిన మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కొనియాడారు. నంద్యాల స్థానిక గాంధీ చౌక్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఒక్కడిగా ముందుకు వచ్చిన మహాత్మా గాంధీ తన పోరాటంలో భారతదేశం మొత్తాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహానుభావుడన్నారు. మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వ్యక్తులు ప్రపంచంలో ఎవరూ ఉండరనీ.... తరాలు మారిన గాంధీ సిద్ధాంతాలు.. ఆయన చేసిన పోరాటాలు చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటాయన్నారు. ప్రపంచంలో నేటికీ కోట్లాదిమంది గాంధీ చూపిన బాటలో నడుస్తున్నారంటే... ఆయన సిద్ధాంతాలు ఎంత గొప్పవో చెప్పనవసరం లేదని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు.

L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్
అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.
(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)
పూర్తి వివరములకు: 85200 10739, 85200 23866
జె.లక్ష్మీకాంత రెడ్డి, చైర్మన్

# వివాదంలో 'యానిమల్' నటి త్రిప్తి డిమ్రి.. స్పందించిన టీమ్



**'యానిమల్'తో దేశవ్యాప్తంగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి డిమ్రి . తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నట్లు వస్తోన్న వార్తలపై ఆమె టీమ్ స్పందించింది.**

'యానిమల్'తో దేశవ్యాప్తంగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి డిమ్రి. ప్రస్తుతం కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉన్న ఆమె తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై ఆమె టీమ్ స్పందించింది. ఒక స్టేట్మెంట్ కూడా రిలీజ్ చేసింది. "తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్లో త్రిప్తి డిమ్రి ఎంతో చురుగ్గా పాల్గొంటున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈవెంట్స్, ఇంటర్వ్యూలకు హాజరవుతూ వృత్తిపరమైన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ మినహాయించి వ్యక్తిగతంగా ఎలాంటి కార్యక్రమాల్లోనూ ఆమె పాల్గొనడం లేదు. ఇలాంటివాటికి సంబంధించి డబ్బులు తీసుకోవడం లేదా అదనంగా వసూలుచేయడం వంటివి చేయలేదు" అని టీమ్ స్పష్టతనిచ్చింది. 'ఎఫ్ఎల్ఓ'లోని మహిళా పారిశ్రామికవేత్తలు జైపుర్లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హాజరుకావాలని కోరుతూ ఇటీవల త్రిప్తి డిమ్రికి రూ.5 లక్షలు అందజేశారని సమాచారం. ఇదిలాఉండగా, అనివార్య కారణాల వల్ల త్రిప్తి ఈవెంట్కు హాజరుకాలేదు. దీంతో ఆగ్రహానికి లోనైన మహిళలు.. త్రిప్తి తీరును తప్పుబట్టారు. భవిష్యత్తులో ఆమె సినిమాలు బాయ్కట్ చేస్తామని హెచ్చరించారు. ఈవెంట్లో ఏర్పాటుచేసిన ఆమె పోస్టర్లను ధ్వంసం చేయడానికి యత్నించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈక్రమంలోనే దీనిగురించి ఆమె టీమ్ క్లారిటీ ఇచ్చింది.



## 2024లో బెస్ట్ హారర్ ఫిల్మ్స్.. 'భ్రమయుగం' ఏ స్థానంలో ఉందంటే!

**మమ్ముట్టి కీలక పాత్రలో రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో రూపొందిన హారర్ ఫిల్మ్ 'భ్రమయుగం' ఈ ఏడాది టాప్-25 హారర్ ఫిల్మ్స్ జాబితాలో రెండో స్థానంలో నిలిచింది.**


మమ్ముట్టి కీలక పాత్రలో నటించిన మలయాళ హారర్ ఫిల్మ్ 'భ్రమయుగం'. రాహుల్ సదాశివన్ దర్శకుడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. సుమారు రూ.27 కోట్లతో నిర్మించిన ఈ చిత్రం రూ.85 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, విమర్శకుల ప్రశంసలూ అందుకుంది. తాజాగా 'భ్రమయుగం' సోషల్మీడియా వేదికగా మరోసారి ట్రెండ్ అవుతోంది.

వివిధ భాషల్లోని సినిమాలను విశ్లేషించి జానర్ల వారీగా వాటికి రివ్యూలు రేటింగ్స్ ఇస్తుంటుంది 'లెటర్ బాక్స్'. 2024లో వచ్చిన బెస్ట్ 25 హారర్ ఫిల్మ్స్ జాబితాను తాజాగా విడుదల చేసింది. ఇందులో 'భ్రమయుగం' రెండో స్థానంలో నిలిచింది. దర్శకుడు రాహుల్ సదాశివన్ సినిమాను తెరకెక్కించిన విధానం, కుడుమోన్ పొట్టిగా మమ్ముట్టి నటన సినిమాకు హైలైట్గా నిలిచాయి. అంతేకాదు, సినిమాను బ్లాక్ అండ్ వైట్ లో తీయడం గమనార్హం. ప్రస్తుతం సోనీలివ్ ఓటీటీ వేదికగా 'భ్రమయుగం' తెలుగులో ఆడియోలోనూ అందుబాటులో ఉంది. 2024 సంవత్సరానికి సంబంధించి 'లెటర్ బాక్స్' విడుదల చేసిన టాప్ 25 హారర్ ఫిల్మ్ జాబితాలో 'ది సబాన్స్' తొలి స్థానంలో నిలిచింది. జపనీస్ మూవీ 'చిమే' మూడో స్థానం దక్కించుకుంది. ఇక వరుసగా 'డెడ్ టాలెంట్స్ సొసైటీ', 'యువర్ మాన్స్టర్, 'ఏలియన్ రొమ్యూలస్', 'ది గర్ల్ విత్ ది నీడిల్', 'స్ట్రేంజ్ డార్లింగ్', 'ఎక్యుమా', 'ఐ సా ది టీవీ గ్లో' చిత్రాలు టాప్-10 హారర్ మూవీస్గా నిలిచాయి. ఇటీవల విడుదలైన సంచలన విజయం సాధించిన 'సే2' 23వ స్థానంలో ఉంది.



## చరిత్రలో నేటి ప్రత్యేకత

- అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవం
- అంతర్జాతీయ అహింసా దినం, గాంధీ జయంతి.
- 1869: గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో మహాత్మా గాంధీ జన్మించాడు (మ.1948). (చిత్రంలో)
- 1904: భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జననం (మ.1966).(చిత్రంలో)
- 1928: సాహితీవేత్త, బహుముఖ కళా శిల్పి ఎస్.వి.జోగారావు జననం (మ.1992).
- 1966: భారతదేశంలోని 16 రైల్వే జోన్‌లలో ఒకటైన దక్షిణ మధ్య రైల్వే ప్రారంభం.
- 1975: తమిళనాడుకు చెందిన భారత రాజకీయనాయకుడు, భారత రత్న పుర-స్కార గ్రహీత కె.కామరాజ్ మరణం (జ.1903).
- 2006: డా.జయప్రకాశ్ నారాయణ్ చే లోక్ సత్తా పార్టీ స్థాపించబడినది.


మహాత్మా గాంధీ



లాల్ బహదూర్ శాస్త్రి


శిల్పి ఎస్.వి.జోగారావు



దక్షిణ మధ్య రైల్వే ప్రారంభం.


కె.కామరాజ్


డా.జయప్రకాశ్ నారాయణ్



## ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్.. మళ్లీ అగ్రస్థానానికి జస్ ప్రీత్ బుమ్రా

**ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ టీమ్ ఇండియా సీనియర్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు.**




టీమ్ ఇండియా సీనియర్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా (870 రేటింగ్ పాయింట్లు) ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్లో మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. అతడు రవిచంద్రన్ అశ్విన్ (869)ని వెనక్కినెట్టి నంబర్ వన్గా నిలిచాడు. బంగ్లాదేశ్తో తో జరిగిన రెండు టెస్టుల సిరీస్లో బుమ్రా, అశ్విన్ అదరగొట్టిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ చెరో 11 వికెట్లు పడగొట్టారు. అయితే, అశ్విన్ కంటే బుమ్రా పొదుపుగా బౌలింగ్ చేశాడు. జోష్ హేజిల్ వుడ్, పాట్ కమిన్స్, కగిసో రబాడ వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. భారత ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక, బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు మెరుగై మూడో స్థానానికి చేరాడు. విరాట్ కోహ్లి ఆరు స్థానాలు ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. రిషబ్ పంత్ మూడు స్థానాలు దిగజారి 9వ స్థానానికి పరిమితమయ్యాడు. రోహిత్ శర్మ టాప్ 10 నుంచి కిందకు పడిపోయాడు. అతడు ఐదు స్థానాలు దిగజారి 15వ స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో జో రూట్, కేన్ విలియమ్సన్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంగ్లాండ్ తో జరిగిన టెస్టు సిరీస్లో సమయంలోనూ బుమ్రా అగ్రస్థానంలో నిలిచాడు. అప్పుడు మూడు స్థానాలు ఎగబాకి అశ్విన్ను వెనక్కినెట్టాడు. ఈ క్రమంలోనే సుదీర్ఘ ఫార్మాట్లో అగ్రస్థానంలో నిలిచిన బౌలర్గా రికార్డు సృష్టించాడు. మరో విషయం ఏంటంటే.. ఈ ఏడాది టెస్టుల్లో అత్యధిక తీసిన బౌలర్ కూడా బుమానే. అతడు 7 మ్యాచ్లో 38 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య కూడా 7 మ్యాచ్లో 38 వికెట్లు పడగొట్టినా బౌలింగ్ యావరేజ్ పరంగా బుమ్రా మెరుగ్గా ఉన్నాడు.

## హోమ్ డెకరేషన్

# మొక్కలు త్వరగా పెరగాలంటే కుండీల్లో వీటిని వేయండి

**గార్డెనింగ్ అంటే చాలా మందికి ఇష్టం. కానీ, దీనిని సరిగ్గా మెంటెయి-ఎన్ చేయలేరు. అలాంటి వారు ఏయే టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకోండి. ఇంట్లో చెట్లు ఉంటే చాలా అందంగా ఉంటుంది. దీని వల్ల ఇంటికి అందమే కాదు. మనసు కూడా ప్రశాంతంగా అనిపిస్తుంది. అలాంటప్పుడు చెట్లు పెంచాలనుకునేవారు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అప్పుడే చెట్లు చక్కగా ఆరోగ్యంగా పెరుగుతాయి. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి.**





### దూరం దూరంగా..



కొంతమంది నేలపై మొక్కలని పెంచినప్పుడు పక్కపక్కనే పెడుతుంటారు. దీని వల్ల మొక్కలు సరిగ్గా పెరగవు. కాబట్టి, కాస్తా దూరందూరంగా పెట్టండి. దీని వల్ల చెట్లు చక్కగా పెరుగుతాయి.

### వాడిన కూరగాయ తొక్కలు..

మనం ఇంట్లో వండిన కూరలు, కూరగాయల తొక్కల్ని కూడా చెట్ల మొదళ్ళలో వేయొచ్చు. ఇందులోని పోషకాలు మొక్కలకి బలాన్నిస్తాయి. దీంతో మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి.



### కాఫీ..

మనం వాడిన కాఫీ గ్రౌండ్స్ వేయొచ్చు. ఇది మంచి ఎరువు అని చెప్పొచ్చు. చెట్ల మొదట్లో వీటిని వేయడం వల్ల మొక్కలు చక్కగా పెరుగుతాయి. కాబట్టి, కాఫీ గ్రౌండ్స్, వాడిన టీ పొడర్ని కూడా వాడొచ్చు.



### పాత కుండలు..

పాత కుండల్లోనూ చెట్లను పెంచొచ్చు. దీని వల్ల ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు తగ్గుతాయి. చూడ్డానికి కూడా కాస్తా క్రియేటివిటీగా కనిపిస్తాయి. కొన్ని ట్రేస్ని మీకు మీరుగానే ట్రై చేయొచ్చు. ఇంట్లో వాడని వస్తువులని ఇలా ప్లాంట్ ట్రేస్లా తయారుచేసి వాడొచ్చు.



### చెట్లకి నీరు..



చెట్లకి నీరు పోయాల్సిన అవసరం లేదు. కానీ, చెట్లకి నీరు పోసినప్పుడు మూలాలు తడిచేలా నీరు పోయండి. దీని వల్ల వేర్లకి నీరు అంది చక్కగా ఆరోగ్యంగా పెరుగుతాయి.

### ఎగ్ షెల్స్..

మొక్కలు నాటేటప్పుడు, విత్తనాలు చల్లేటప్పుడు ఎగ్ షెల్స్ పెట్టి నాటాలి. దీని వల్ల రూట్స్ బలంగా పెరుగుతాయి. కాబట్టి, ఇక నుంచి ఎగ్ షెల్స్ని ఊరికే పారేయొద్దు. వీటిని నాటిన చెట్లకి కూడా వేయొచ్చు. ఇందువల్ల చెట్లు అందంగా పెరుగుతాయి.



